01ATP05F «««_01ATP05F «««.qxd 05-06-2023 PM 11:38 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 06 జూన్ 2023 పేజీలు : 04

దేశానికే రాష్ట్రం.. రోల్ మోడల్

- సంక్షేమం, అభివృద్ధే వైకాపా లక్ష్యం - అడ్డుకోవడమే చంద్రబాబు ధ్యేయం - గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే

ప్రజా సమ్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

కదిరి, జూన్ 5 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభవృద్ధికార్యక్రమాలు చేపట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశానికే రోల్‌మోడల్‌గా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీర్చి దిద్దుతున్నారని, ఎమ్మెల్యే డా.పివిసిద్దారెడ్డి తెలి పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని సాహమీరియా స్ట్రీట్ వార్డు సచివాలయ పరిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి పాల్గొని ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుని ప్రభుత్వం ముద్రించిన కరపత్రికలను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వార్డులో నెలకొన్న వివిధ రకాల సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లగా సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత కులమతాలు, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకా లు అందజేస్తున్నామన్నారు. వారు సచివాలయ వ్యవస్థ, వాలెంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి వివక్షతకు తావు లేకుం డా అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. ఒకవైపు సంక్షేమం, మరోవైపు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే ఓర్వలేని చంద్రబాబు అడుగడుగునా అడ్డు తగులుతున్నారని ఆరోపించారు. అభివృద్ధికి సహకరిచాల్సిన ప్రతిపక్షాలు అపద్దాలుచెప్పి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలి పారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ అధికారం వైకాపాదే అని ధీమా వ్యక్తం చేశారు. అంతకు ముందు ఎమ్మెల్యే వార్డు పరిధిలోకి రాగానే వైఎస్ఆర్‌సిపి నాయకులు ప్రజా ప్రతినిధులు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలి కారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర మ్‌న్ నజిమున్నీసా సాధిక్, వైస్ చైర్మన్లు గంగాదేవి, రాజశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు , వైకాపా నాయకులు, మాజీ సమన్వయ కర్త ఇస్మాయిల్, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పచ్చ నాయకులకు పిచ్చి పరాకాష్టకు చేరింది - విప్ కాపు

రాయదుర్గం,జూన్ 5,ప్రభాతవార్త:

పచ్చ నియకులకు పిచ్చి ముదిరి పరా కాష్టకు చేరిందని కాపు రామచంద్రారెడ్డి అన్నారు. కంపూటర్,పుల్పోన్ కనిపెట్టి ంది ఐటి రంగ హైదరాబాద్‌కు తెచ్చింది,అబ్దుల్ కలామ్‌ను రాష్ట్రపతి చేసింది, పీవీ సంధుకి బ్యాడ్మింటన్,సత్య నాదెండ్లకు కంప్యూటర్ నెర్పింది ,బ్రిటిష్ వారితో యుద్ధం చేసింది,పాత పార్లమెంట్,రాష్ట్రపతి భవనాలను నిర్మించింది నేనే అని చంద్రబాబు నాయుడు పిచ్చి ముదిరి ఏ విధంగా అయితే మాట్టా డుతాడో అదే విధంగానే మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు మాట్లాడు తున్నా డు.544 నేషనల్ హైవేతానోక్కడినే వేయించానని ముదిరిన పిచ్చితో మాట్లాడుతున్నాడు.ఈ రహదారి అనం

విప్ కాపు రామచంద్రారెడ్డి

తపురం,రాప్తాడు, ఉరవకోండ, కళ్యాణదుర్గం, రాయదుర్గం,మొలకలమూరు నియోజకవర్గాల మీరుగా వుతుంది.గతంలో ఈ నియోజక వర్గంలో ఎమ్మెలుగా ఉన్న ప్రభాకర్ చౌదరి, పరిటాల సునీత,పయ్యావుల కేశవ్,ఉన్నం హను మంతరాయ చౌదరి,కర్ణాటక మాజీ మం త్రి శ్రీరాములు కూడా ఈ రహదారిని ఏర్పటుకు కృషి చేశామని చెప్పుకుం టు న్నారు.కానీ వీరెవరు చెయలేదంటూ తానే ఈ రహదారి నిర్మాణానికి కృషి యేశానని కాలవ చేప్పుకోవడం విడ్డూరంగా ఉంది.ఈ ఆరు నియోజక వర్గాలకు కాలవ ఎక్కడే ఎమ్మెల్యేనా? పిచ్చి ముదిరిన మిటలు కాక పోతే ఏమిటి విడ్డూరం అంటూ ప్రశ్నిం చారు. యతా గురు చంద్రబాబు ఎలా ఉంటే శిష్యూడు కాలవ శ్రీనివాసులు కూడా అలాగే ప్రవర్తిస్తున్నాడని ఎద్దేవాచేశారు.

రాయదుర్గం జాతీయ రహదారులను చిత్రపటంలో నిలిపాం

జాతీయ రహదారిపై కాలవ పెల్పీ

- మేము వేయించిన రహదారుల్లోనే గార్మెంట్ ఉత్పత్తులు ఎగుమతులు
- కాపు అసమర్థతతో కుంటు పడిన అభివృద్ధి - నన్ను పశు భాషలో విమర్శించడమే కాపు పని - విఫ్
హోదాలో ఉన్నావ్ ఒళ్ళు దగ్గర పెట్టుకో
- కాపు అసమర్థతపై కాలవ ఎద్దేవా
- జాతీయ రహదారిపై 8వ సెల్పీ

రాయదుర్గం,జూన్ 5,ప్రభాతవార్త:

విప్ కాపు రామచంద్రారెడ్డి తనను పశుభాషాలో అడిపోసుకోవడం తప్ప ఏనాడు ఈ ప్రాంత అభివృద్ధిపై శ్రద్ధ పుట్టలేదని టీడీపీ పాలిట్ మూకయరో సభ్యులు మాజీ మంత్రి కాలవ శ్రీనిం ఆసులు వియర్శించారు.తన 50వారాల పెల్పీ ఛాలెంజ్‌లోభాగంగా టీడీపీ హయాంలో నిర్మించాన జాతీయ రహదారిపై సోమవారం ఆయన 8వపెల్పీ వీడియోను విడుదలచేశారు.అత్యంత మారు మూలన ఉన్న రాయ దుర్గాన్ని జాతీచ చిత్ర పటంలో నిలిపామన్నారు.తన పట్టుదల,చంద్ర బాబు నాయుడు అశీస్సుల వల్ల హనగల్ నుండి అనంతపురం వరకు ఎన్‌హెచ్ 544 డిడిపేరుతో రూ.540 కోట్లతో కహదారి నిర్మాణం జరిగిందన్నారు. బళ్లారినుండి ఉరవ కొండ మీదుగా అనంతపురం దాకా జాతీయ కహదారి ఉన్నందున సమిపంలో మరోకటి సాధ్యపడదనే రేంద్రం మొదట్లో ఈ ప్రతిపదనను ఒప్పుకోలేదన్నారు.అయితే కేంద్ర మంత్రి నితీన్ గడ్కరీని ఒప్పించి ఈ రహ దారిని యంద్రబాబు నాయుడు మంజూరు చేయించారన్నారు. రాయ దుర్గం నుండి గారెంమంట్ ఉత్పత్తులను దేశంలోని ఇవిధ ప్రాంతాలకు ఎగుమతి చేయడానికి ప్రస్తుతం ఇది ఎం తో ఉపయోగపడు తుంద న్నారు. మూడు సార్లు ఎమ్మె ల్యేగా గెలచిన కాపు రామ చంద్రారెడ్డి ప్రజలకు పని కోచ్చే ఇట్లాంటి శ్వాశిత పనులు ఎం దుకు చేయలేదని సూటిగా ప్రశ్నించారు.అభివృద్ధిలో పోటి పడటం చేతకాక సహనం కో ల్పోతున్న కాపు పశుభాషలో తనను విమర్శిస్తుంటాడని దు య్య బట్టారు. ప్రభుత్వ విప్ హోదాలో ఉన్న అతను ఒళ్ళు దగ్గర పెట్టుకోని మాట్టాడాలని హెచ్చరించారు. కాపు అసమర్థత వల్లే రాయదుర్గం అభివృద్ధిలో వునుకబడి ఉంద న్నారు. ఆప్పటికైనా అదనికి తమ్ముంటే ఇట్లాంటి అభివృద్ధి సనులు సాధించాలని సవిల్ విసిరారు.

జగన్ పాలనలో దళిత ఎమ్మెల్యేకే రక్షణ లేదు

- ఇంక సామాన్య దళిత, గిరిజనులకు రక్షణ ఎక్కడుంటుంది
- దీనికి కచ్చితంగా మూల్యంచెల్లించుకుంటారు.. మాజీ మంత్రి పరిటాలసునీత
- కొండేపి ఎమ్మెల్యే డోలా వీరాంజినేయస్వామిపై దాడిని ఖండించిన సునీత

మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం, జూన్ 5 ప్రభాతవార్త బ్యూరో

సీఎం జగన్ పాలనలో ఒక దళిత ఎమ్మెల్యేకు రక్షణ లేదని, ఇక సామాన్య దళిత, గిరిజనులకు రక్షణ ఎక్కడ ఉంటుం దని రాప్తాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ప్రకాశం జిల్లా, కొండేపి ఎమ్మెల్యే డోలా వీరాంజినేయస్వామిపై దాడిని ఆమె తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం కక్షసాధింపు చర్యల్లో భాగంగానే ఈ దాడులని సునీత వ్యాఖ్యానించారు. పదేపదే స్వామినే లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నారని మండి పడ్డారు. అసెంబ్లీ సాక్షజగా ఎమ్మెల్యే డోలా వీరాంజినేయులు స్వామిపై రెండు సార్లు దాడి జరిగిందన్నారు. అయినా ఏ రోజు జగన్ దీనిని ఖండించ లేదన్నారు. నిరసన తెలిపితే చంపేస్తారా.. ప్రజలకు నిరసన తెలిపే హక్కులేదా అని నిలదీశారు. ఎమ్మెల్యే స్వామి ఇంటి ముట్టడికి వైసీపీ నేతలు పిలుపునిస్తే.. ఎమ్మెల్యేకు రక్షణ ఇవ్వాల్సిందిపోయి ముట్టడికి పోలీసులు సహకరించడమేంటని ప్రశ్నించారు. వీరాంజినేయస్వామిపై దాడి, పోలీసుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నాలుగేళ్ల పాలనలో ఇలాంటి సంఘటనలు ఎన్నో చూశామని, రానున్న రోజుల్లో జగన్ వీటన్నింటికీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని సునీత హెచ్చరించారు.

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధం
గోడపత్రికల ఆవిష్కరణ -జిల్లా కలెక్టర్

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, అధికారులు

అనంతపురం కలెక్టరేట్, జూన్ 5 ప్రభాతవార్త

స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం గర్భస్థపిండ నిర్ధారణ నిషేదిత చట్టంకు సంబందించి గోడపత్రికలను జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రతి నెలా నిర్దేశిత తేదీల్లో ప్రతి గ్రామంలోను సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా మండలాల్లో ఆయాశాఖల అధికారులు మీటింగ్ ల్లో పాల్గొని ఆడపిల్ల ఆవశ్యకతను ప్రజలకు తెలియచేయాలన్నారు. ఇదే కార్య క్రమంలో అతిసా రా వ్యాధి, ఐడిసి ఎఫ్ కార్యక్రమం గోడపత్రికలను కూడా ఆవిష్కరించారు. అతిసారా వ్యాధి ఐదు సంవత్సరాల్లోపు చిన్నపిల్లలో ల్లో కనిపించే ప్రమాదకర సంకేతమని ఇందు కోసం అంగన్‌వాడి వారితో కలిసి నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. అతిసారా వ్యాధి చికిత్స కోసం స్థాని ఆశా, ఎఎన్ఎంలను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఒ మధుసూదన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వీరబ్బాయి, డిఐఒ డాక్టర్ యుగంధర్, జిల్లా పరిషత్ సిఇఒ భాస్కర్‌రెడ్డి, ట్రైనీ కలెక్టర్ కుషాలిజైన్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు చెబుతాం, స్పందనలో 439 అర్జీలు

స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

- రీ ఓపెన్ కేసుల్లో అర్జీదారులు సంతృప్తి చెందేలా సమాధానం ఇవ్వాలి
-జిల్లా స్థాయి అధికారులు తమ క్షేత్రస్థాయి సిబ్బందితో నిరంతరం మానిటర్ చేయాలి
-జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, జూన్ 5 ప్రభాతవార్త

జగనన్నకు చెబుతాం, స్పందన అర్జీలకు సంబంధించి రీ ఓపెన్ కేసుల్లో అర్జీదారులు సంతృప్తి చెందేలా అధికారులు సమాధానం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన స్పందన గ్రీవెన్స్ కార్యక్రమం అనంతరం అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా స మా వే శా న్ని నిర్వహించారు. స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో 439 అర్జీలను ప్రజల నుండి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, ట్రైనీ కలెక్టర్ కుశాలిజైన్, డిఆర్ఒ గాయత్రిదేవి, అన్సెట్ సిఇఒ కేశవనాయుడు, ఆర్డీఒ మధుసూదన్, వివిధశాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న ఆర్డీఒ మధుసూదన్, తదితరులు

జగనన్నకు చెబుదాం స్పందన అర్జీల ఎండార్స్‌మెంట్ నాణ్యతగా ఉండాలి

- రీ ఓపెన్ అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

ప్రజలతో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

మడకశిర టౌన్, జూన్ 5 ప్రభాతవార్త

జగనన్నకు చెబుదాం స్పందన అర్జీల ఎండోర్స్ మెంట్ నాణ్య తగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు తహశీల్దార్లను ఆదే శించారు. సోమవారం మడకశి ర పట్టణంలోని పెనుకొండ రోడ్డులో ఉన్న వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాలలో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి స్పందన కార్యక్ర మం అమలులో భాగంగా సోమ వారం నిర్వహించిన స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి 384 అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్ర మంలో స్థానిక ఎమ్మెల్యే తిప్పేస్వామి పాల్గొన్నారు. పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తిక్, డీఆర్ఓకొండయ్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొ న్నా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆర్డిఒ, తహశీల్దారు లాగిన్‌లలో ఉన్న రీఓపెన్ అర్జీలను వెంటనే పరిష్కరించాలన్నారు. సదరు అర్జీలను మరొ కసారి క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారుడు ఏ సమస్య లేవన ెత్తాడు. అందుకు సరైన విధంగా పరిష్కారంచూపాలి. ఒక వేళ చర్య తీసుకోలేకపోతే ఎందుకు తీసుకో లేకపోతున్నామన్న వివరాలను స్పష్టంగా అర్జీ దారునికి తెలియ జేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఒ విజయ్‌కుమార్, హౌసింగ్ పిడి చంద్ర మౌళి రెడ్డి, పీఆర్ ఎస్ఈ గపాల్‌రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, డిఆర్డిఏ పిడి నరసయ్య, డిపిఒ విజయ్‌కుమార్, డిఎంహెచ్ఒ డాక్టర్. కృష్ణారెడ్డి, డిసిహెచ్ఎస్ డా. ఎం.టి.నాయక్, డిసిఒ కృష్ణానా యక్, జిల్లా పరిశ్ర మల అధికారి చాంద్ బాషా, చేనేత జౌళి శాఖ ఏడి రమేష్, పట్టు పరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ రషీద్‌ఖాన్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పర్యవరణ పరిరక్షణకు పునరంకితం కావాలి - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు : వరినరాలను వరిశుభ్రంగా ఉంది, కాలుష్యాన్ని నియ ంత్రించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పేర్కొన్నారు.

సోమవారం మడకశిర పట్టణంలో ఆచార్య ఎన్జీరంగా వ్యవ సాయ ఇంజినీరింగ్ కళాశాల ఆవరణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భం గా జిల్లా సామా జిక అటవీ విభాగం, కళా శాల ఎన్‌సిసి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మొక్కలు పెంచ డం ద్వారా మనకు కావలసిన ఆక్సిజన్ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ రవీంద్రరెడ్డి, కళాశాల అసోషియేట్ డీన్ డాక్టర్ హేమ కుమార్, ప్రోగ్రామ్ ఆఫీసర్ మురళీకృష్ణ, మంజుళ, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారాన్ని అడ్డం పెట్టుకుని జనాల్ని తరలించిన సభ అట్టర్‌ప్లాప్

- ఉమామహేశ్వరనాయుడు

మాట్లాడుతున్న ఉమామహేశ్వరనాయుడు

కళ్యాణదుర్గం టౌన్, జూన్ 5 ప్రభాతవార్త : మంత్రి ఉషాశ్రీ చరణ్ అధికారాన్ని అడ్డం పె ట్టుకుని విజయోత్సవ సభకు జనాల్ని తరలించిన సభ అట్టర్ ప్లాగా మారిపోయిందని కళ్యాణదుర్గం నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు అన్నారు. అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గ ఎన్టీఆర్ భవన్‌లో ఉమామహేశ్వరనాయుడు విలేకర్లు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాయలసీమను దోపిడీ చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అవినీతి అక్రమాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన మంత్రి ఉషాశ్రీ చరణ్‌లు నిర్వహించిన విజయోత్సవ సభకు విలువ లేకుండా పోయిందన్నారు. ఇలాంటి వారా నీతులు చెప్పేందుకు ఇక్కడికి వచ్చి సభలు నిర్వహించడం సిగ్గు చేటు అన్నారు. అధికారాన్ని వాలెంటరీ వ్యవస్థను పూర్తిగా మంత్రి అధజకార దర్పణాన్ని ప్రదర్శించి ప్రజలను తరలించాలని అన్నారు. ఇలాంటి అవినీతి మంత్రికి మరోసారిఓటు వేయమని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలందరూ గమనిస్తున్నారని ఎన్ని కుట్రలు కుయుక్లుఉ చేసినా ఈసారి టీడీపీనే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

పిల్లలపల్లిలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి వ్యక్తికి తీవ్రగాయాలు

ప్రమాదానికి గురైన భీమసేన

బ్రహ్మసముద్రం జూన్ 05 ప్రభాతవార్త, : మండలంలోని పిల్లలపల్లి గ్రామంలో గాజుల భీమసేన అనే వ్యక్తి తన ఇంటి పక్కనేవున్న చెట్టు కొమ్మలను అడ్డుగావున్న వాటిని తొలగిస్తూవుండగా ఇంటిపైన వున్న విధ్యత్ తీగలు తగిలి ప్రమాదానికి గురైనట్టు బంధువులు తెలిపారు మెరుగైన వైధ్యం కోసం అనంతపురంకు తరలించినట్టు తెలిపారు

హుండీపగల గొట్టిన గుర్తుతెలియని వ్యక్తులు

చోరీజరిగిన దృశ్యం

బ్రహ్మసముద్రం జూన్ 05 ప్రభాతవార్త, : వేపులపర్తి శ్రీ రంగనాథస్వామి దేవస్థానంలో హుండీపగలగొట్టిన గుర్తుతెలియని వ్యక్తులు పోలీసుల వివరాల మేరకు వేపులపర్తి రంగనాథస్వామి దేవస్థానంలో అదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు తూర్పు ద్వారంగేటునుండి దేవాలయంలోకి చొరబడి హూండీని తీసుకెళ్ళి పగలగొట్టి అందుకోని డబ్బును తీసుకెళ్ళినట్టు యస్ఐ పరశురాముడు తెలిపారు.ఈఓ నంసింహారెడ్డి ఇచ్చిన పిర్యాదుమేరకు హుండీలో సుమారు 10వేలవరకు వుండవచ్చని అన్నారు

విత్తన వేరుశనగ పంపిణీ

వేరుశనగ పంపిణీ చేస్తున్న దృశ్యం

బ్రహ్మాన ముద్రం జూన్ 05 ప్రభాతవార్త, : మండలంలోని పడమటి కోడిపల్లి గ్రామంలో ఖరీఫ్ విత్తన వేరుశనగ రైతులకు అవసరమైన విత్తన వేరుశనగను కార్యకర్తలు రైతులకు సోమవరం నాయకులు అందించారు.రైతులకు ప్రభుత్వం అన్నివిదాల అదుకుంటుందని అన్నారు రైతులు వేరుశనగ అవసరమైన వారు సచివాలయంకు వచ్చి వివరాలు నమోదుచేసుకొని తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ వరుణ్,ఎంపిటీసి నరసిహ,గంగాధర, మోహన్,మహేష్, పాలయ్య,మంజునాథ తదితరులు పాల్గొన్నారు

ఉపాధి కూలీలకు పేస్లిప్‌లు, పనిముట్లు ఇవ్వాలి

కార్డులు చూపుతున్న ఉపాధి కూలీలు

చిలమత్తూరు, జూన్ 5 ప్రభాతవార్త : ఉపాధి కూలీలకు పేస్లిప్‌లు, పనిముట్లు, వేసవి అలవెన్స్ ఇవ్వాలని వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఫిరంగి ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఉపాధి కూలీలకు ఎంత కూలి పడుతుందో తెల్పకుండా మోసం చేస్తున్నారన్నారు. గతంలో వేసవికాలంలో పనిచేసే ఉపాధి కూలీలకు అదనంగా కూలి వేసేవారని వాటిని తొలగించడం దారుణమన్నారు. వీటితోపాటు పని ప్రదేశంలో టెంట్లు, మజ్జిగ, మంచినీరు, ప్రథమ చికిత్స కిట్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే లేపాక్షి మండలంలో కూలీలకు ఇవ్వాల్సిన పనిముట్లు వారికి పంపిణీ చేయకుండా మీనమేషాలు లెక్కిస్తున్నారన్నారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ వున్న పనిముట్లు పంపిణీ చేయాలని సూచించిన స్థానిక ఉపాధి ఎపిఒ నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఇక రెండు రోజుల్లో పంపిణీ చేయకపోతే ఎంపిడిఒ కార్యాలయం ఎదుట పెద్దఎత్తున ఆందోళన చేపడతామన్నారు. జిల్లా వ్యాప్తంగా కూలీలకు పంపిణీ చేయకుండా కార్యాలయాల్లో మూలుగుతున్న పనిముట్లను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం చిలమత్తూరు మండలంలో ఉపాధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

నాణ్యమైన వేరుశనగ పంపిణీ చేయాలి - సిపిఎం

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

చిలమత్తూరు, జూన్ 5 ప్రభాతవార్త : రైతులకు పంపిణీ చేస్తున్న సబ్సిడీ వేరుశనగ కాయలు నాశిరకంగా వున్నాయని సిపిఎం ఆధ్వర్యంలో చిలమత్తూరు ఆర్‌బికె వద్ద రైతులు సోమవారం నిరసన తెలిపారు. రైతులకు పంపిణీ చేసిన వేరుశనగలో రాళ్లతో పాటు నాశిరకంగా విత్తనాలు అధికంగా వున్నాయని నాయకులు ఆరోపించారు. నాణ్యమైన విత్తనాలు ఇవ్వాలని కోరుతూ వ్యవసాయశాఖ అధికారి వంశీకృష్ణకు రైతులు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఫిరంగి ప్రవీణ్‌కుమార్, నాయకులు రామచంద్ర, రైతులు నారాయణప్ప, అమరప్ప, సూర్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

టాటా మేజిక్, ఆటో ఢీ ఒకరి మృతి.. ఆరుగురికి గాయాలు

ఆటో నుంచి కింద పడిపోయిన వెంకటేష్

బెలుగుప్ప, జూన్ 5 ప్రభాతవార్త : మండల పరిధిలో నర్సాపురం గేటు దగ్గర నిలబడిన ఆటోను టాటామేజిక్ డ్రైవర్ అతివేగంతో నిలబడి ఉన్న ఆటోను ఢీ కొని నర్సాపురం గ్రామానికి చెందిన పట్ల వెంకటేషులు అక్కడికక్కడే మృతి చెందారు. ఆటోలో ప్రయాణిస్తున్న ఆరుగురు తీవ్ర గాయాలతో కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. వెంకటేషులు భార్య పద్మావతి బెలుగుప్ప పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- కళ్యాణదుర్గం డిఎస్పీ శ్రీనివాసులు

మొక్కలు నాటుతున్న డిఎస్పీ శ్రీనివాసులు

కళ్యాణదుర్గం, జూన్ 5 ప్రభాతవార్త : కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించడంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కళ్యాణదుర్గం డిఎస్పీ శ్రీనివాసు లు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కర్ణంచిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా అడవులను పెంచాల్సిన అవసరం ఉందని, వాతావరణం కాలుష్యం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సూచించారు. మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే వాటి ఫలాలు తిరిగి మనమే పొందుతామని గుర్తు చేశారు. పాఠశాల ఆవరణంలో 150 వివిధ రకాల మొక్కలను నాటి పిల్లలకు అందించారు. వాటిని సంరక్షించే బాధ్యత కూడా పాఠశాల యాజమాన్యం తీసుకోవాలని ఇందుకు తమ సహకారం ఉంటుందని భరసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్సై ఆశాబేగం, కెసిజిహెచ్ పాఠశాల అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ కరణం తిప్పేస్వామి, పాఠశాల ఉపాధ్యాయులు హనుమంతు, రాజశేఖర్, దేవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూతన మసీదుకు భూమిపూజ

నూతన మసీదు నిర్మాణాకి భూమిపూజకు ప్రత్యేక ఫాతెహాలు నిర్వహిస్తున్న దృశ్యం

బొమ్మనహాళ్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : మండల పరిధిలోని ఉద్దేహాళ్ గ్రామంలో నూతన మసీదు కోసం ముస్లిం సోదరులు సోమవారం భూమి పూజ నిర్వహించి ప్రత్యేక పాతెహాలు, చదివింపులు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కణేకల్, బళ్లారి, ఉద్దేహాళ్, శ్రీధరఘట్ట గ్రామాల్లో మసీదుల్లో హాబిసాబ్ (గురువులు)లచే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఉద్దేహాళ్ మసీదు ముతవల్లీ బాబాఫకృద్దీన్ మాట్లాడుతూ.. గ్రామంలోని ముస్లిం సోదరులు అందరూ సమావేశం నిర్వహించి 40 అడుగుల వెడల్పు, 50 అడుగుల వెడల్పుతో ముస్లిం సోదరులు నమాజు నిర్వహించుటకు మసీదు నిర్వహించుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామని వారు తెలిపారు. అందుకు సంబంధించిన ప్రభుత్వ అనుమతులతోపాటు నిధుల సేకరణ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు నిర్ధారించుకున్నామని వారు తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథి కణేకల్ సాహెబ్ అబ్దుల్ హుస్సేన్ ఖాద్రి, బళ్లారికి చెందిన ముసద్ది ఖాద్రి, కణేకల్‌కు చెందిన మాజీ ఎంపిటిసి సినిమా ఫకృద్దీన్, ఎంసిచర్మాస్ సాబ్, షబ్బీర్ సాబ్‌లతోపాటు గోవిందవాడ, కల్లుహోళ్ల, దర్గాహొన్నూరు, బొమ్మనహాళ్, చంద్రగిరి, నేమకల్లు, శ్రీధరగట్ట, గోనేహాల్, ఏలంగి, ఉంతకల్లు, మసీదులకు సంబంధించిన ముతవల్లులు, వారితోపాటు ఉద్దేహాల్ గ్రామ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన డిఎస్పీ శ్రీనివాసులు

మొక్కలు నాటుతున్న దృశ్యం

కంబదూరు, జూన్ 5,ప్రభాతవార్త: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కంబదూరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో సోమవారం కళ్యాణ దుర్గం డిఎస్పీ శ్రీనివాసులు మొక్కలు నాటి నీరు పోశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజేష్,పోలీస్ సిబ్బంది,కంబదూరు గ్రామసర్పంచ్ పద్మావతమ్మ భర్తతిమ్మప్ప పాల్గొన్నారు.

దళారీ వ్యవస్థను అరికట్టాలని ఎస్సీ,ఎస్టీ జేఏసీ వినతి

ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

కంబదూరు,జూన్ 5,ప్రభాతవార్త: మండల వ్యాప్తంగా 2023-24వ ఆర్థిక సంవత్సరంలో ఖరీఫ్ సీజన్‌లో గతంలో రైతులు తీసుకున్న పంటరుణాలను రెన్యూవల్ చేయడానికై బ్యాంక్‌లకు వెళ్ళిన రైతులతో లంచాలు తీసుకోని రెన్యూవల్ చేయిస్తున్న దళారీ వ్యవస్థను ఆరికట్టాలంటూ సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా కంబదూరు మండల తహశీల్దార్ నయాజ్ అహ్మద్‌కు రైతులతో కలసి ఎస్సీ,ఎస్టీ జేఏసీ తాలుకా అధ్యక్షుడు చెలిమప్ప,మండల అధ్యక్షుడు ములకనూరు డాబా రమేష్ రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.ముఖ్యంగా తిమ్మపురం బ్యాంక్ మేనేజర్ వ్యవహరిస్తున్న తీరు,విధి నిర్వహణ సరిగా లేదని,ఆ అధికారిపై తగు విచారణ చర్యలు చేపట్టి,రైతులకు,వినియోగదారులకు న్యాయం జరిగేలా చూడాలని విన్నమించుకున్న ఫిర్యాదులో పేర్కొన్నారు.ప్రధాన కార్యదర్శి నాగరాజు,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ కళాశాలపై చర్యలు తీసుకోండి

ధర్మవరం,జూన్ 5,ప్రభాతవార్త: పట్టణంలోని ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ డిగ్రీ మరియు జూనియర్ కళాశాలల యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు ఓ ప్రకటలో తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కళాశాలల్లో ఎలాంటి మౌలిక సదుపాయాలు లే ఉండా కళాశాలలను నిర్వహింస్తున్నారని మండిపడ్డారు. పట్టణంలోని సాయికృపా డిగ్రీ కళాశాల,శ్రీ సాయా డిగ్రీ కళాశాల,సత్యకృసా మహిళా డిగ్రీ కళాశాల, శ్రీనివాస డిగ్రీ కళాశాల,వివేకానంద డిగ్రీ కళాశాలలు ధర్మవరం పట్టణంలో ఉన్నాయని అయితే సాయి కృపా డిగ్రీ కళాశాలకు ఎటువంటి ప్రభుత్వ పరిమిషన్ లేకుండా ఇష్టాను సారంగా కమర్షియల్ కాంప్లెక్స్ బిల్డింగ్‌లో కళాశాల నడుపుతున్నారని వారి పై చర్యలు తీసుకోవాలని.మరి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఐదు లేదా ఏడు సంవత్సరాలు అగ్రిమెంట్ ఉంటుందని అది పూర్తి అయినా కూడా కళాశాలలను నడుపుతున్నారని,అదేవిదంగా కళాశాలలో ప్రిన్సిపల్‌కు పీహెచ్డీ అర్హత లెకుండనే ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్నారని యుజిసి పద్ధతి పాటించకుండా వ్యవహరిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అనిల్,నవీన్,బాబావలి,పవన్,మురళి తదితరులు పాల్గొన్నారు.

నేడు పోష్టల్ శాఖ వారిచే ప్రత్యేక శిబిరం

వైకాపా నాయకుడు రంజిత్ కుమార్

అమరాపురం,జూన్ 5,ప్రభాతవార్త: మంబల పరిధిలో గౌడనకుంట గ్రామం నందు మంగళవారం పోష్టల్ శాఖ వారిచే ప్రమాధ భీమా పథకంపై ప్రత్యేక శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు వైకాపా యువ నాయకుడు రంజిత్ కుమార్ తెలిపారు.ఈ ప్రమాధ భీమ పథకం ద్వారా రోడ్డు ప్రమాదాలు ,పాముకాటు,విద్యాత్ ప్రమాధాలు,అగ్ని ప్రమాదాలు మొదలగునవి ఈ ప్రమాధ భీమా ద్వారా అబ్ధి 10 లక్షల రూపాయలదాకా ప్రమాధ భీమా అందే అవకాశం ఉందని మంగళవారం పోష్టల్ సిబ్బంది మాగ్రామంలో పర్యటించి ప్రమాధ భీమా చేయించడం జరుగుతుంది.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు.

జిల్లా కలెక్టర్ దృష్టికి మండల సమస్యలు

స్పందన కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

అమరావురం,జూన్ 5,ప్రభాతవార్త : మండలంలోని ప్రధాన సమస్యలను జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు దృష్టికి తీసుకెల్లినట్లు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు జయకుమార్,మండల కన్వీనర్ గణేష్,మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి గౌడనకుంట జయరామప్ప,రాష్ట్ర బిసి సెల్ సాధికారిక కమిటీ సభ్యులు మంజునాథ్‌లు తెలిపారు.అమరావురం మండల కేంద్రం నుండి విరుప సముద్రం వరకు అర్థాంతరంగా అగిన రోడ్డు పనుల వల్ల గుంతల మయమై ప్రయానికులు,వాహన సోదకులు ప్రమాధాలకు గురి అవుతున్నిరు. 2021-22 సంవత్సరంలో వేసిన పంటలు దేబ్బతిని పూర్తిగా నష్టపోవడం జరిగిందని,నష్ట పరిహారం ఇవ్వాలని కోరారు.తమడేపల్లి పంచాయితీకి వాల్టా చట్టాన్ని రద్దు చేసి అధికారులు బోర్లు వేసుకోవడానికి అవకాశం కల్పించాలని కోరారు.అదేవిదంగా ఇంటింటికి సరుకులు పంపిణి కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేసినా కూడా అనేక గ్రామాల్లో అమలు కావడం లేదన్నారు.మండల కేంద్రంలో సులబ్ కాంప్లేక్స్ మరియు బస్ సెల్‌టర్లు లేని కారణంగా ప్రయానికులు,ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,తగిన సౌకర్యలు కల్పించాలని కలెక్టర్‌కు విన్నమించినట్లు వారు తెలిపారు. అమరావురం టీడీపీ పార్టీ తరుపున మడకశిర అగ్రికల్చర్ కాలెజ్ నందు జరిగిన స్పందన కార్యక్రమంలో ఈ సమస్యలను విన్నమించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెన్నప్ప,బూత్ కన్వీనర్ విద్యసాగర్ తదితరులు పాల్గొన్నారు

కనగానపల్లి ఎంపిడిఓగా అలివేలమ్మ

బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంపిడిఓ

కనగానపల్లి, జూన్ 5 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం నతూన ఎంపిడిఓగా అలివేలమ్మ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈమె అనంతపురం రూరల్ మండలంలో ఈఓఆర్డిగా పని చేస్తూ పదోన్నతిపై ఎంపిడిఓగా రావడం జరిగింది. ఇక్కడ పని చేస్తున్న లక్ష్మినారాయణ యాడికి మండల ఎంపిడిఓగా బదిలీ అయ్యారు. నూతన ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన అలివేలమ్మ మాట్లాడుతూ..ప్రజల సమస్యలుపరిష్కరించేందుకు తమ వంతు కృషిచేస్తామని తెలిపారు. ఆమె ఎంపిడిఓ కార్యాలయం ఏఓ వెంకటాచలపలి, సీనియర్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం, టైపిస్ట్ కెబి.నరేష్, ఏపిఓ వెంకటేష్‌నాయక్, ఉపాధిసిబ్బంది పుష్పగుచ్చంఅందించి స్వాగతం పలికారు.

స్పందనకు 48 పటిషన్లు

బాధితులను వివరాలను అడిగి తెలుసుకుంటున్న ఎస్.పి. ఎస్.వి.మాధవ రెడ్డి

పుట్టపర్తి, జూన్ 05, ప్రభాతవార్త : శ్రీసత్యసాయి జిల్లా పోలీస్ కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజలతో 48 పిటిషన్లను జిల్లాఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి స్వీకరించారు. ఎక్కువగా రస్తావివాదాలు, కుటుంబ కలహాలు, అదనపు కట్నం, భర్త/అత్తారింటి వేధింపులు, ఉద్యోగ మోసాలు, భూ వివాదాలు, ఆర్థిక, సైబర్ మోసాలు తదితర సమస్యలను బాధితులు ఎస్పికి విన్నవించుకున్నారు. వారి సమస్యలను సావధానంగా విన్న ఎస్పి చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పి ఎన్.విష్ణు, దిశ డిఎస్పి వరప్రసాద్, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సి గ్రూప్‌సి పోటీపరీక్షల కొరకు దరఖాస్తు చేసుకోండి

పుట్టపర్తిరూరల్, జూన్ 05, ప్రభాతవార్త

స్టాఫ్ సెలక్షన్ కమీషన్ (ఎస్ఎస్‌సి) భారత ప్రభుత్వం నిర్వహించే గ్రెప్‌సి ఉద్యోగాల కొరకు కంటైండ్ హయ్యర్ సెకెండరీ (10+2) లెవల్ పరీక్షల, 2023 కొరకు ఈ నెల 09వ తేదిన నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని, అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని శ్రీసత్యసాయిజిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య ఒక ప్రకటనలో కోరారు. వివిధ మంత్రిత్వ శాఖలు/డిపార్ట్‌మెంట్స్/ భారత ప్రభుత్వ కార్యాలయాల యందు, వివిధ రాజ్యాంగ బద్ధ సంస్థలు, చట్టబద్ధమైన సంస్థలు/ట్రిబ్యునల్స్ మొదలగుసంస్థల్లో గ్రూప్ సి ఉద్యోగాలైన లోయర్ డవిజనల్ క్లర్క్/ జూనియర్ సెక్రెటరియేట్ అసిస్టెంట్,డేటా ఎంట్రీ ఆపరేటర్ల నియామకాల కొరకు పోటీపరీక్షలు నిర్వహించబడునన్నారు. సంబంధిత పోస్టుల సంఖ్య, అర్హత, వయస్సు, విద్యార్హత,పరీక్ష ఫీజు, ఎంపిక విధానం, అప్లై చేయువిధానం మొదలగు పూర్తి వివరాలకు సంబంధించి వెబ్‌సైట్‌లో ఉంచడం జరిగిందని, http://ssc.nic.in/ నందు మాత్రమే ఈ నెల 8వ తేదిలోపు దరఖాస్తు చేసుకోవాలని, ఆన్‌లైన్ ఫీజుచెల్లించేందుకు ఈ నెల 10వ తేదిని తుదిగడువుగా తెలియజేశారు. సౌత్ రీజియన్ నందు 2023 ఆగస్టు నెలలో సదరు పరీక్షను కంప్యూటర్ ఆధారిత పరీక్షగా 22కేంద్రాలు/నగరాలలో ఆంధ్ర ప్రదేశ్ నందు 10 కేంద్రాలలో, పాండిచ్చేరిలో 01 కేంద్రంలో, తమిళనాడులో 08 మరియు తెంగాణలో 03 కేంద్రాలలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు.

పిహెచ్‌సిలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్

శ్రీసత్యసాయిజిల్లా (వైద్యం), జూన్ 05, ప్రభాతవార్త

పోగాకు ఉత్పత్తుల అమ్మకాలపై అపరాధ రుసుము విధిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన కొత్తచెరువులోని పిహెచ్‌సి పరిధిలో ఎన్‌సిడిసిడి, ఆర్‌బిఎస్‌కె పిఓ డాక్టర్ నివేదిత ఆధ్వర్యంలో సోమవారం ఎన్ఫోర్స్‌మెంట్‌డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిగరేట్, ఇతర పొగాకు ఉత్పత్తుల నియంత్రణ చట్టం 2003 ప్రకారం స్థానిక కొత్తచెరువు సచివాలయం 4 నుండి జడ్పిహైస్కూల్ పురవీధుల మీదుగా బస్టాండ్ సర్కిల్ వరకు ఎన్ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వమించారు.ఈ కార్యక్రమంలో సిగరేట్లు, బిడిలు అమ్ముతున్న వర్తక అమ్మకం దారుల షాపులను తనికీ చేసి బహిరంగ ప్రదేశాల్లో పోగాకు ఉత్పత్తులను వినియోగిస్తున్న వారిపై సెక్షన్ 4(6) ప్రకారం జరిమాన విధించారు. అదే విధంగా కాట్పా 23 చట్టం గురించి అవగాహన కల్పించారు. అంతేకాకుండా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పలుచోట్ల మొక్కలు నాటారు. అనంతరం ఐడసిఎఫ్ ఉధృత అతిసార నియంత్రణ కార్యక్రమం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ గౌరీదేవి, డిసిఎం త్రిలోక్‌నాథ్, సైకాలజిస్ట్ రానమ్మ, కానిస్టేబుల్ రవిచంద్ర, ఎంపిహెచ్ఓ కంబగిరి, ఎంపిహెఫ్ఎస్ నరసింహులు, హెల్త్ అసిస్టెంట్ సూర్యశేఖర్ రెడ్డి, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, లైన్ డిపార్ట్‌మెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

శ్రీసత్యసాయి జిల్లా(వైద్యం), జూన్ 05, ప్రభాతవార్త

ఇండియన్‌రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మొక్కలు నాటుతున్న దృశ్యం

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పుట్టపర్తి సమీపంలోని హ్యాపీ హోం ట్రస్ట్ పరిసరాల్లో మొక్కలు నాటారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ మెంబర్ హెచ్.రంజితా దేవి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలని, మొక్కల పెరుగుదలకు ప్లాస్టిక్‌ను నిషేధించాలని కోరారు. ఈకార్యక్రమంలో డాక్టర్ కె.రాజాసాయి, దర్శిని, రెడ్ క్రాస్ కో ఆర్డినేటర్ బి.రమేష్, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆర్‌టిసి సిబ్బంది ఆధ్వర్యంలో మొక్కలు నాటుతున్న దృశ్యం

ఆర్‌టిసి డిపో ఆవరణంలో... అలాగే పుట్టపర్తి ఆర్‌టిసి డిపో ఆవరణంలో డిపో మేనేజర్ తమ సిబ్బందితో కలసి చెట్లు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కొరకు తమ వంతు కృషి చేసే ప్రయత్నం చేస్తామని సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్యారేజ్ సిబ్బంది, కండక్టర్లు, డ్రైవర్లు, కార్యాలయ సిబ్బంది,అన్ని అసోసియేషన్‌ల నాయకులు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయాధికారిగా జి.శుభకర్

నూతన మండల వ్యవసాయాధికారి జి.శుభకర్

ఉరవకొండ, జూన్ 5 ప్రభాతవార్త : మండల వ్యవసాయాధికారిగా జి.శుభకర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. రాప్తాడు మండల ఏఓగా ఉన్న ఆయన్ను సాధారణ బదిలీల్లో భాగంగా ఉరవకొండకు బదిలీ చేయగా ఇక్కడ మండల వ్యవసాయాధికారిగా పనిచేస్తున్న జి.శశికళను అనంతపురం రూరల్ మండల వ్యవసాయాధికారిగా బదిలీ చేశారు. ఈ సందర్భంగా నూతన ఏఓ జి.శుభకర్ మాట్లాడుతూ మండలంలోని రైతులందరికీ అందుబాటులో ఉండి సేవలందిస్తానని అందరూ సహకరించాలని కోరారు.

రాష్ట్ర సంయుక్త కార్యదర్శికి మాతృవియోగం

నివాళులర్పిస్తున్న జెడ్‌పిటిసి ఉమేష్

అగళి, జూన్ 5 ప్రభాతవార్త : వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, కుంచిటికాపు రాష్ట్ర డైరెక్టర్ ఎస్ఆర్.దేవరాజు తల్లి నరసమ్మ అనారోగ్యంతో మృతి చెందినట్ల

03ATP05_03ATP05.qxd 05-06-2023 PM 11:39 Page 1

ప్లాస్టిక్‌ను నియంత్రిద్దాం పర్యవరణాన్ని పరిరక్షించుకుందాం

అనంతపురం న్యూటౌన్, జూన్ 5 ప్రభాతవార్త

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నెహ్రూ యువ కేంద్రం అనంతపుంర వారి ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ యువ కేంద్రం సమావేశ మందిరంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే విద్యార్థులకు వక్తృత్వ, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా ఐక్యరాజ్య సమితి అవార్డు గ్రహీత జిల్లా యువ అధికారి బిసాటి భర త్, ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ గరుగు బాలాజీ, నెహ్రూ యు వ కేంద్రం ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ జి.శ్రీనివాసులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాటి జీవన్‌కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నగరూరు రసూల్, జి.ప్రకృతిధర్మ పీఠం సభ్యులు విజయకుమార్ పాల్గొన్నారు. ముఖ్య అతి థులు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్‌ను వినియోగించటం, తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని అలాగే మనం ప్లాస్టిక్‌ను ఎక్కువ మొత్తంలో విని యోగించటం వల్లే పర్యావరణానికి అనేక రకాలుగా హాని కలుగుతోం దన్నా రు. కావున మొక్కలు నాటి భూతాపాన్ని తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంజీవిని మిల్లె ట్స్ అండ్ నేచుర్ ఫుడ్ ప్రొడక్ట్స్ సంజీవరెడ్డి వారి సహ కారంతో మిల్లెట్స్ మేళా ఏర్పాటు చేసి పాల్గొన్న యువతీ యువ కులకు కుర్ర పాయసం, కొర్ర పలావ్ అందజేశారు. అలాగే విద్యార్థుల కు వక్తృత్వ, క్విజ్ పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థుల కు బహుమతులను ప్రధానం చేశారు. అలాగే పాల్గొన్న విద్యార్థులకు ప్రశం సా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి పథం యూ త్ అసోషియేషన్ అధ్యక్షుడు జయమారుతి, యువజన జాగృత సొసైటీ ప్రెసిడె ంట్ వెంకటేష్, యువమిత్ర యూత్ వెల్ఫేర్ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, వాలెం టీర్లు తుకారాం, లోకేష్, రాజా, రూబీ, బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కలను నాటుతున్న దృశ్యం

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

అనంతపురం న్యూటౌన్, జూన్ 5 ప్రభాతవార్త

2023 ఉపాధ్యాయ బదిలీలకు సంబంధించి ఇంగ్లీష్ సబ్జెక్టులో 376 ఖా ళీలు ఉండగా ప్రస్తుతం కేవలం 171 మాత్రమే కనబరుసు న్నారు. దీనితో సీనియర్లు మారు మూల ప్రాంతాల్లో లాంగ్ స్టాండి ంగ్ 8 సంవత్సరాలు పూర్తి చేసు కున్న వారు ఈ బ్లాకుల ద్వారా మరింత మారుమూల ప్రాంతా లకు వెళ్లవ లసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇంగ్లీష్ సబ్జెక్ట్ ప్రమోషన్లు వాయిదా పడ్డాయి. అనే నేపన్ని చూపిస్తూ ఇలా చేస్తే అనారోగ్యంతో, వయోభారంతో ఇబ్బంది పడుతున్న సీనియర్ ఉపా ధ్యాయులు, మహిళ ఉపాధ్యాయులు జిల్లాలో ఎక్కడో పోస్ట్ చేయబడితే తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుంది. కావున వెంటనే ఈ విషయాన్ని సిఎస్ ఈ వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరి ంచగలరు. కావున సమస్యలు సత్వరమే డిఇఓ సాయిరాంకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు, జిల్లా అధ్యక్షులు జి. వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సిరా జుద్దీన్, జిల్లా అసోషియేషన్ కార్యదర్శి హనుమప్ప, జిల్లా ఉపాధ్యక్షులు సతీష్, భాస్కర్, రాష్ట్ర కౌన్సిలర్ సర్దార్‌వలి, గోపాల్ నాయుడు, నాయకులు ఇజి నాగభూషణం, గోరంట్ల శ్రీనివాసులు, లక్ష్మి నారాయణ, నజీర్, బంగి ఎర్రిస్వామి, రంగనాయకులు, ఓబులేసు, కిషోర్, సలామ్, నరసింహులు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

డిఇఓకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఆర్‌బికెల ద్వారా నాణ్యమైన ఎరువులు విత్తనాలు ఇవ్వాలి
- ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్

శింగనమల, జూన్ 5 ప్రభాతవార్త

ఆర్‌బికెల ద్వారా రైతులకు నా ణ్యమైన ఎరువులు, విత్తనాలు ఇవ్వాలని ఏపి రైతు సంఘం జి ల్లాప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని సలకం చెరువు రైతు భరోసా కేంద్రాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేరు శనగ విత్తనాలు రైతులకు అందుబాటులో లేవని, అవి కూడా చాలా చోట్ల నాసిరకం విత్తనాలు కనపడుతున్నాయని, ముఖ్యంగా వేరుశనగతోపాటు అంతర్‌పంటల విత్తనాలు గతంలో అందించేవారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేద న్నారు. రైతులకు నఖిలీ విత్తనాలు, నఖిలీ పురుగు మందులతో తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని, ఫలితంగా వారు తీవ్రంగా నష్టపోతున్నార న్నారు. రైతులకు మేలు జరిగే విధంగా సమగ్ర పంటల భీమా పథకం అమ లు చేయాలని, అన్ని ఆర్‌బికెల ద్వారా విత్తనాలు, ఎరువులు, పురుగు మం దులు గిట్టుబాటు ధరతో ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలన్నారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ మండల కార్యదర్శి పి.రామాంజినేయులు, సహాయ కార్యద ర్శి మధుయాదవ్, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, నారప్ప, భయన్న, కు ళ్లాయప్ప, కోనప్ప, రాజు, సాంబయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎరువులను పరిశీలిస్తున్న సిపిఐ నేతలు

సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలి
- ఏపిజిఇఎ తాలూకా అధయక్షులు శ్రీరాములు

శింగనమల, జూన్ 5 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సిపిఎస్‌ను రుద్దు పరిచి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని ఏపి జిఇఏ తాలూకా అధయక్షులు శ్రీరాము లు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికై ఏపి జిఇఎ ఉద్యో గులు ప్రతి తాలూకా కేంద్రంలో చేస్తున్న నిరాహార దీక్షలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం వద్ద ఒకరోజు రిలే నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి రోజు 1న జీతబత్యాలు చెల్లించే విధంగా చటట ం చేయాలని, 25/11/1993 కంటే ముందు నియమితులైన ఎన్ఎంఆర్ కంటింజెంట్ ఉద్యోగులను తక్షణం రెగ్యులర్ చేయాలని, అన్ని శాఖల్లో డిఎస్సీ ద్వారా నియిమతులైన కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు సమానపనికి సమాన వేతనం ఇవ్వాలి. 11వ పిఆర్‌సి అమలులో ప్రభుత్వం చేసుకున్న ఒప్పందంలో ఆర్థిక పరమైన బకాయిలను డిఎ ఎరియత్‌ను తక్షణమే విడుదల చేఆలని పేర్కొన్నారు. ఉద్యోగులు చేస్తున్న రిలే నిరాహార దీక్షకు మండల కేంద్రంలోని కమ్యునిటీ హెల్త్ సెంటర్ డా.రమణానాయక్, సిహెచ్ఓ శివప్రసాద్, దీక్ష శిభిరానికి వెళ్లి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సతీష్, ఉపాధ్యక్షులు అశ్వర్థనారాయణ, సుధాకర్, రామాంజి నేయులు, ఓబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు సంఘీభావం తెలుపుతున్న డా.రమణనాయక్

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
- సిఐటియు నాయకులు

అనంతపురం, జూన్ 05 ప్రభాతవార్త

మున్సిపల్ కార్మికుల సమస్యల ను తీర్చాలని వారికి అవసరమైన సరెండర్ లీవ్, చెప్పులు నూనె, సబ్బులు ఇవ్వాలని, అదే విధంగా రెండు నెలల బకాయి, హెల్త్ అల వెన్స్ ఇవ్వాలని, మలేరియా, గార్బేజ్‌కోవిడ్ కార్మికుల జీతాలు వెంటనే ఇవ్వాలని, స్పందన కార్యక్రమంలో సిఐటియు నాయకులతో కలిసి సమస్యలను విన్నవించారు. సోమ వారం ఈ సందర్భంగా సమస్యలను పరిష్కరించాలని అర్జీని అంద జేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి వెంకట్ నారాయణ పాలొ నడం జరిగింది. జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మినారాయణ, అధ్యక్షతన కార్యదర్శిలు బండారి ఎర్రిస్వామి, సాకే తిరుమలేష్, ట్రెజరర్ లోఇ్మనరసమ్మ, ఉపాధ్య క్షులు శేషేం ద్రకుమార్, ఎం.నల్లప్ప (ఎమ్మార్పిఎస్) కమిటీ సభ్యులు, రాఘ వేంద్ర ప్రసాద్, ఎం.ఆదినారాయణ, నాగేంద్ర లక్ష్మినారాయణ, హెచ్.శివ, స్పందన కార్యక్రమంలో పాల్గొన్నారు.

అధికారులకు అర్జీని అందిస్తున్న మున్సిపల్ కార్మికులు, సిఐటియు నేతలు

ఘనంగా దండు అనుచరుడు కాయల సురేష్ జన్మదిన వేడుకలు

సురేష్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న దండు శ్రీనివాసులు

దండు శ్రీనివాసులుకు కేక్ తిని పిస్తున్న కాయల సురేష్ యాదవ్

శింగనమల, జూన్ 5 ప్రభాతవార్త

తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో తన అనుచరుడు కాయల సురేష్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని దండు శ్రీనివాసులు కార్యా లయంలో కేక్ కట్ చేసి ఘనంగా కాయల సురేష్ జన్మదిన వేడుకలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ నేతలు సత్కరించి, పూల బొకే లను అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, శింగనమల నియోజకవర్గ బిసి సెల్ నాయకులు బెస్త నారాయణస్వామి, తలారి తిప్పన్న, రంగాపురం శ్రీరా ములు, శివరామకృష్ణ, రంగస్వామి, దండు సతీష్, ఐటిడిపి ఛాంపియన్ ముని, మొండెం శివ, రాజు, దాదు, సోము తదితరులు పాల్గొన్నారు.

పర్యవరణ పరిరక్షణ మనందరి బాధ్యత
- డిఎస్పీ వెంకట శివారెడ్డి

మొక్కలు నాటుతున్న డిఎస్పీ వెంకట శివారెడ్డి

రాప్తాడు, జూన్ 5 ప్రభాతవార్త

పర్యవరణ పరిరక్షణపై మనందరం మేల్కోవాల్సిన బాధ్యత ఉందని, రానున్న భూవితరాలకు మంచి వాతావరణాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో పర్యావరణాన్ని కాపాడాలని రూరల్ డిఎస్పీ వెంకటశివారెడ్డి అన్నారు. సోమవారం అంతర్జాతీయ పర్యవరణ దినోత్సవం-2023ను పురస్కరిం చుకుని మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ స్కూల్‌లో చెట్లు నాటారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. మొక్కలు పెంచడం ద్వారా మనకు కావాల్సిన ఆక్సీజన్ లభిస్తుందన్నారు. జూన్ 5 ప్రపంచ పర్యవరణ దినో త్సవం సందర్భంగా పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని తద్వారా పర్యా వరణాన్ని రక్షించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ మోహన్, స్టేషన్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ ఫాస్టర్ ఫెలోషిప్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ ప్రారంభం

అనంతపురం అర్బన్, జూన్ 5 ప్రభాతవార్త

స్థానిక హౌసింగ్ బోర్డులో రాయలసీమ పాస్టర్ ఫెలోషిప్ అడ్మి నిస్ట్రేషన్ ఆఫీసు సోమవారం ప్రారం భించారు. ప్రారంభ ప్రార్థనగా రెవ డా.ఎస్‌కె.కృపాదాసు చేశారు. ము ఖ్య అతిథులుగా స్పీకర్ ఎస్ ప్రభా కర్ (బళ్లారి), టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామి దాసు పాల్గొన్నారు. స్పీకర్‌గా వచ్చిన ప్రభాకర్ మాట్లాడుతూ.. పాస్టర్స్ ఐక్యత కలి గి, దేవుని నమ్ముకుంటే దేవుడే అన్ని సమకూరుస్తాడని చెప్పారు. ఈటె స్వామిదాస్ మాట్లాడుతూ.. తెలుగుదేశం ప్రభుత్వం వస్తే మొదటిసారిగా పా స్టర్స్‌కు ప్రాధాన్యత ఇస్తామన్నారు. పాస్టర్స్‌ను జెరుసలేం యాత్రకు, సబ్సిడి లోన్స్ అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ రెవ డి మోజెస్, కార్యదర్శి సిహెచ్ దాస్, పాస్టర్ గంగాధర్, ట్రెజరర్ లక్ష్మినారా యణ, పాస్టర్ ఎం.మాణిక్యరాజు, పాస్టర్ జె ఆంటోని, సలహాదారులు పాస్టర్ ఎం.క్రిస్టఫర్, పాస్టర్ ఎం.యాకోబు, పాస్టర్ ఎం.తిమోతి, పాస్టర్స్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఈటె స్వామిదాస్

ఉపాధ్యాయ బదిలీల్లో అన్ని ఖాళీలను చూపించాలి
- నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ నేతలు

అనంతపురం న్యూటౌన్, జూన్ 5 ప్రభాతవార్త

ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయ బదిలీల్లో అన్ని ఖాళీలను చూపించాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిలు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాసరావు ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క రకంగా, ఒక్కొక్క జబ్జెక్టు విషయంలో ఒక రకంగా ఖాళ్ళలను ప్రదర్శిస్తూ ఉన్నారని ఉపాధ్యాయులు వాపోతున్నట్లు తెలిపారు. చాలా వరకు ఖాళీలను బ్లాక్ చేయడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని వేదనకు గురవుతున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో బదిలీల్లో అన్ని ఖాళీలను చూపించాలని ప్రభుత్వాన్ని కోరారు.

జిసిడిఓగా వాణిదేవి నియామకం

అనంతపురం న్యూటౌన్, జూన్ 5 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష జిసిడిఓగా వాణి దేవిని నియమిస్తూ డిఈఓ, ఏపిసి ఎం. సాయిరామ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశా రు. జిసిడిఓ పోస్టుకు రెండు సార్లు నోటి ఫికే షన్ ఇవ్వగా మూడు దరఖాస్తులు వచ్చా యని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంట ర్వ్యూలు నిర్వహించామని, ఈ ఇంటర్వ్యూలలో గార్లదిన్నె మండలం రాప్తాడు హై స్కూల్ హెచ్ఎం వాణజదేవి ఎంపిక కావడంతో నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈమె గతంలో ఉమ్మడి జిల్లా జిసిడిఓగా 2015 నుంచి 2017 వకు పని చేసింది. త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు.

జిసిడిఓగా బాధ్యతలు స్వీకరిసుత్న వాణిదేవి

ఎస్సీ, ఎస్టీల భూములు ఆక్రమిస్తున్నారు కాపాడండి
- స్పందనలో జిల్లా కలెక్టర్‌ని కోరిన సాకే హరి

అనంతపురం న్యూటౌన్, జూన్ 5 ప్రభాతవార్త

ఎస్సీ, ఎస్టీల భూములను దౌర్జన్యంగా ఆక్రమిస్తున్నారు. మీరే కాపాడాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసిరాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు. స్పం దన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గౌతమిని జేఏసి ఆధ్వర్యంలో సాకే హరి కలిసి భూములను కబ్జాదారుల నుంచి రక్షించాలని వినతిపత్రం అందించారు. అనంతరం సాకే హరి మాట్లాడుతూ.. దళిత, గిరిజనుల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని న్యాయం కోసం కాళ్లరిగేలా తిరిగి అలసిపోతున్నామని వాపోయారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు రేకలకుంట రామాంజినేయులు, కాశీం, రామకృష్ణ, చెన్న కేశవ, ప్రతాప్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

నేటి నుండి మినీ సబ్ జూనియర్ జాతీయ సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్
- అనంత క్రీడా గ్రామంలో ఏర్పాట్లు పూర్తి - ఆర్డిటి సహకారంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నాం సాఫ్ట్‌బాల్ సీఈఓ వెంకటేశులు

ఎస్కేయూ, జూన్ 5, ప్రభాతవార్త: ఆర్డిటి అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్‌బాల్ అసోషియేషన్ సంయుక్త సహకారంతో ఈ నెల 6నుంచి 8వ తేది వరకు అనంత క్రీడా మైదానం ఆర్డిటి అనంతపురంలోని గ్రాస్ రూట్ లెవల్ అండర్-11, అండర్-13 బాల, బాలికల 13వ పోనీ, మినీ సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ జాతీయ టోర్నమెంట్ నిర్వహణ ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. జాతీయ ప్రమాణాలతో కోర్టులను మార్కింగ్ చేసి, సర్వాంగ సుందరంగా క్రీడా మైదానాలను తయారు చేశారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్‌బాల్ అసో షియేషన్ సీఈఓ వెంకటే శులు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌కు ముఖ్య అతి థులుగా ఆచార్య రామకృష్ణారెడ్డి, వైస్ చాన్సిలర్ ఎస్కే యూనివర్సిటీ , తిప్పేస్వామి ఆర్‌డిటి, ప్రవీణ్ అనోకర్ ఈఓ సాఫ్ట్‌బాల్ అసోషియేషన్ ఆఫ్ ఇండియా, కేశవ్ నాయు డు ఆన్ సెట్ సీఈఓ, భరత్ మాంటిసోరి విద్యాసంస్థల అది . నేత, జగ న్నాథ్‌రెడ్డి చీఫ్ కోచ్, టోర్నమెంట్ అబ్జర్వర్ తదతరు పాల్గొంటారని తెలియజే శారు. గ్రాస్ రూట్ లెవల్ నుంచి క్రీడాంశాలలో మెలుకవులు సాధించి ఉన్నత లక్ష్యాలను అధిగమించి గోప్ప క్రీడాకారులను తయారు చేయాలనేది ఆర్డిటి అక్ష్యమని, ఆ లక్ష్యలకు అను గుణంగా ఈ అండర్- 11, అండర్-14 మినీ సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ జాతీయ టోర్నమెంట్ గ్రాస్ రూట్ లెవల్ క్రీడాకారులకు ఈ టోర్నమెంట్ చక్కగా ఉపయోగపడుతుందన్నారు. ఇది ఆర్డిటి వేదికగ జరగడం శుభ సంతోషకదా యకమని, ఎదుగుతున్న క్రీడాకార లకు ఈ టోర్నమెంట్ ద్వారా గుర్తింపు పోంది అంతర్జాతీయ క్రీడీకీరులుగా ఎదగడానికి ఇది ఓక వేదిక కావాలని తెలియజేశారు. ఈ టోర్న మెంట్‌కు 14 రాష్ట్రాల బాల, బాలికల జట్లు పాల్గొంటాయని, సుమారుగా 600 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శశిభూషన్ అధ్య క్ష లు, నాగేంద్ర కార్యదర్శి, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రభాకర్, కేశవ మూ ర్తి, గోపాల్‌రెడ్డి, లతాదేవి, చంద్ర సీనాయర్ క్రీడాకారులు బద్రి, సాయి, సిం హాద్రి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రాక్టిస్ చేస్తున్న క్రీడాకారులు

నూతన ఫ్లైఓవర్ బ్రిడ్జికి మహాత్మా జ్యోతిరావు పూలే పేరు పెట్టాలి
- రిజర్వేషన్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ నేతలు డిమాండ్

అనంతపురం న్యూటౌన్, జూన్ 5 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో టవర్‌క్లాక్ దగ్గర నూతనంగా నిర్మించబడిన ఫ్లైఓవర్ బ్రిడ్జికి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహానీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే పేరు పెట్టాలని రిజర్వేషన్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ నేతలు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆర్ఇఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ హెచ్. రామచంద్ర మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలు జనాభా ఎక్కు వగా ఉన్న అనంతపురం జిల్లాలో కొత్తగా నిర్వాణం అయినటువంటి ఫ్లైఓవర్ బ్రిడ్జికి మహాత్మాజ్యోతిరావు పూలే పేరు పెట్టాలని ఈ దేశంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసి ఈ వర్గాల జీవితాలలో వెలుగు నింపిన మహానీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురువు అయిన మహాత్మాజ్యోతిరావుపూలే పేరు పెట్టడం సమంజసం అని తె లిపారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర గౌరవా ధ్యక్షుడు వలి గొండ రామకృష్ణ, జిల్లా గౌరవా ధ్యక్షులు కోటి మల్లేష్, ఆర్ఇఎఫ్ సలహాదారుడు చౌడికి కృష్ణ, జిల్లా అధ్యక్షులు పుట్లూ రు సుధాకర్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఏ గోవిందు తది తరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రిజర్వేషన్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ నేతలు

మచ్చదత్తరెడ్డి మెరుపు బ్యాటింగ్‌తో అనంత రైజింగ్ స్టార్స్ గెలుపు
- మచ్చా దత్తరెడ్డి 4 సిక్సర్లు 5 ఫోర్లతో అర్ధ సెంచరీ - ప్రతిభను గుర్తించేందుకే అనంత లీగ్ టోర్నమెంట్
- అనంత జిల్లా క్రికెట్ అసోషియేషన్ అధ్యక్షులు ఎల్.ప్రకాష్‌రెడ్డి వెల్లడి

అనంతపురం, జూన్ 5 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా క్రికెట్ అసోషియేషన్ ఆధ్వర్యంలో అనంపతురంలో క్రికెట్ సందడి ప్రారంభమైంది. అనంతపురం క్రికెట్ లీగ్ పేరుతో టోర్నమెంట్ ఆర్డిటి స్టేడియంలో ప్రారంభమైంది. సోమవారం ఉదయం అనంతపురం ఆర్‌డిటి స్టేడియంలో అనంతపూర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ మొదటి పోటీ అనంతపురం రైసింగ్ స్టార్స్ జట్టు కొగటం వారియర్స్ జట్ల మధ్య జరిగింది. అనంతపురం రైజింగ్ స్టార్ జట్టు కెప్టెన్ మచ్చా దత్తారెడ్డి అద్భుతమైన బ్యాటి ంగ్ ప్రదర్శనతో మొదటి మ్యాచ్ అనంతపురం రైసింగ్ స్టార్స్ ఘన విజయం సాధించి మచ్చా దత్తారెడ్డికేవలం 35 బంతుల్లో 4 సిక్సర్లు, 5 ఫోర్ల సాయ ంతో 59 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచారు. అనంతపురం క్రికెట్ లీగ్‌లో మొదటి అర్ధ సెంచరీ నమోదైంది. మచ్చ దత్తారె డ్డి సాధించారు. మొదటి మ్యాచ్ మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా మచ్చ దత్తారెడ్డి ఎంపకయ్యారు. మ చ్చ దత్తారెడ్డి అద్భుత బ్యాటింగ్ ప్రదర్శన గ్రౌండ్ నలుమూలల ఫోర్లు, సిక్సర్ల కొట్టి క్రికెట ర్లను ఆకట్టుకున్నారు. క్రికెట్ అసోషి యేషన్ అ ధ్యక్షు లు ప్రకాష్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రతిభ ఉన్న క్రికెటర్లను గుర్తించేందుకు అనంతపురం క్రికె ట్ అసోషియేషన్‌పోటీలను నిర్వహి స్తామ న్నారు.

మచ్చదత్తరెడ్డి →

భూముల రీ సర్వేకు సహకరించండి
- రైతులను కోరిన తహశీల్దార్ సునీతాబాయి

పామిడి, జూన్ 05 ప్రభాతవార్త

భవిష్యత్తులో భూ వివాదాల పరిష్కారమే లక్ష్యంగా భూముల రీ సర్వే చేపట్టేందుకు ప్రభుత్వం శ్రీకారం అందువల్ల రైతులు సహక రించాలని తహశీల్దార్ సునీతాబా యి కోరారు. మండల పరిదిలోని ఓబుళాపురం గ్రామంలో సోమ వారం రైతన్నలతో సమావేశమైన తహశీల్దార్ సునీతాబాయి గ్రామా నికి చెందిన మ్యాఫ్‌ను చూపిస్తూ భూముల రీ సర్వేపై అవగాహన కల్పించారు. సర్వే నెంబర్ దాని విస్తీర్ణం.. ఎంత భూమి.. భూమిలో ఎవరున్నారంటూ భూములను రీ సర్వే చేపట్టి రికార్డుల శుద్ధీకరణ చేయటమే జగనన్న భూ హక్కు పరిరక్షణ కార్యక్రమం లక్ష్యం అన్నారు. రీ సర్వేను పకడ్బందీగా చేపట్టడానికి రెవెన్యూ పంచాయతీ, సచివాలయ అధికారులు కృషి చేస్తారని భవిష్యత్తులో భూ వివాదాల పరిష్కారమే ప్రధాన ఉద్దేశ్యమని తెలియజేశారు. రీ సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీగా చేపట్టాలని అక్కడున్న అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ క్రాంతికుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శి మునీంద్ర, సర్వేయర్, విఆర్ఓ, విఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

మ్యాప్‌ను చూపిస్తూ రీ సర్వేపై అవగాహణ కల్పిస్తున్న తహశీల్దార్.

శింగనమల మండల సీనియర్ అసిస్టెంట్‌గా వెంకటరామిరెడ్డి

శింగనమల, జూన్ 5 ప్రభాతవార్త

సాధారణ బదిలీలలో భాగంగా గార్లదిన్నె మండలం తహశీల్దారు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహి స్తున్న వెంకటరామిరెడ్డి సోమ వారం శింగనమల తహశీల్దారు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న మండల పిఏబిఆర్‌కు బదిలీ అయ్యారు. రాచేపల్లి నూతన విఆర్ఓగా నాగేంద్ర బాధ్యతలు స్వీకరించారు.

వెంకటరామిరెడ్డి

మొక్కలతోనే పర్యవరణ పరిరక్షణ సాధ్యం
- జెఎన్‌టియుఏ కళాశాల ప్రిన్సిపాల్ సుజాత

జెఎన్‌టియులో మొక్కలునాటుతున్న కళాశాల ప్రిన్సిపాల్ సుజాత

అనంతపురం సిటీ, జూన్ 5 ప్రభాతవార్త

మొక్కలతోనే పర్యవరణపరిరక్షణ సాధ్యం అవుతుందని జెఎన్‌టియుఏ కళాశాల ప్రిన్సిపాల్ సుజాత పేర్కొన్నారు. ప్రంచ పర్యవరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జెఎన్‌టియుఏ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ము ఖ్య అతిథిగా ప్రన్సిపాల్ సుజాత హాజరయ్యారు.

04ATP05_04ATP05.qxd 05-06-2023 PM 11:37 Page 1

పర్యవరణ పరిరక్షణ మనందరి బాధ్యత - ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి

పర్యవరణ పరిరక్షణ దినోత్సవ ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పివిసిద్దారెడ్డి

మున్సిపల్ ఆవరణంలో మొక్కలునాటుతున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి, జూన్ 5 ప్రభాతవార్త

పర్యవరణ పరరక్షణమనందరి బాధ్యత అని ఎమ్మెల్యే డా. పివి. సిద్దారెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ పర్యవరణ దినోత్సవ సందర్భంగా సోమవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ర్యాలీని ఎమ్మెల్యే డా.పివి. సిద్దారెడ్డి జెండా ఊపి ప్రారంభించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యవరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ప్రజల్లో ఈ కార్యక్రమం పట్ల అవగాహన పెంచే విధంగా చొరవ తీసుకోవా లన్నారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సహకారంతో కదిరి మున్సి పాలిటీలో పర్యవరణ పరిరక్షణ చేపట్టే విధంగా తగు చర్యలుచేపట్టామన్నారు. మున్సిపాలిటీని ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దే విధంగా చొరవ తీసుకుంటున్నామన్నారు. పర్య వరణానికి ఆటంకం కలిగించే ఏ రకమైన పనిని ప్రోత్సహించరాదన్నారు. కదిరి పట్టణంలో ప్లాస్టిక్ కవర్లను అరికట్టే విధంగా చర్యలు తీసుకుం టామన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా పర్యవరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి విధంగా ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నజిమున్నీసా సాధిక్, వైస్ చైర్మన్లు రాజశేఖర్‌రెడ్డి, గంగాదేవి, ఆర్‌డిఓ రాఘవేంద్ర, మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు తదిత రులు పాల్గొన్నారు.

పర్యవరణ పరిరక్షణ మొత్తం మన చేతుల్లోనే ఉంది
- జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

మొక్కలను నాటుతున్న జాయింట్ కలెక్టర్ తదితరులు

అనంతపురం న్యూటౌన్, జూన్ 5 ప్రభాతవార్త

స్థానిక శ్రీసాయిబాబా జాతీయ డిగ్రీ కళాశాలలో జిల్లా అటవీశాఖ సహకారంతో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను సిఈఓ క్లబ్ ఆధ్వర్యంలో ఘన ంగా నేడు అనగా 5/06/2023వ తేది నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సి.ప్రభాకర రాజు అధ్యక్షత వహించగా విశిష్ట అతిథులుగా కేతన్‌గార్గ్, జాయింట్ కలెక్టర్ అండ్ అడిషనల్ మేజిస్ట్రేట్, ప్రశాంత్‌కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ పాల్గొనగా ముఖ్య అతిథులుగా డా.బి.చంద్రశేఖర్, డిఎఫ్ఓ, సోషియల్ ఫారెస్ట్ ఆన్ మిషన్ లైఫ్, సందీప్‌కృపాకర్ గుండాల, ఐఎఫ్ఎస్, డిఎఫ్ఓ, అనంతపురం, శ్రీ సాయిబాబా విద్యా సంస్థల ప్రెసిడెంట్ పివి.రమణారెడ్డి, సెక్రెటరీ డా.కె.నిర్మలమ్మ, కరెస్పాండెంట్ పిఎల్ఎన్‌రెడ్డి పాల్గొన్నారు. ఎస్ఎస్‌బిఎన్ కళాశాల ప్రాంగణంలో 50 మొక్కలను ఈ సందర్భంగా అతిథులు నాటారు. ఈ సందర్భంగా కేతన్‌గార్గ్, జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. పర్యావరణ పరి రక్షణ మొత్తం మానవుల చేతుల్లోనే ఉంది, కాలుష్యాన్ని తగ్గించడానికి వీలైన ంత ఎక్కువగా సైకిల్‌లను ఉపయోగించాలని సూచించారు. ప్రశాంత్‌కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ అనేది పర్యవరణానికి, మూగ జీవులకు హాని చేయడంలో ప్రముఖ పాత్రను పోషిస్తోందని తెలుపుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణాన్ని రక్షించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సి.ప్రభా కర్‌రాజు, కళాశాల కరస్పాండెంట్ పిఎల్ ఎన్.రెడ్డి, కళాశాల ప్రెసిడెంట్ పివి. రమణారెడ్డి, తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ తరుపున డేవిడ్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు, ఫ్లోరెన్స్ దీప అండ్ దామోదరరెడ్డి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని రసాయన శాస్త్ర విభాగ, వృక్షశాస్త్ర విభాగ అధ్యాపకులు, డా.ఎం.మధుస్మిత, ఆర్.పుష్పలత, ఇ.లక్ష్మి, జి.రేష్మ, ఆర్. మాధవి, ఎన్‌సిసి ఎఎన్ఓ ఎం.జైను బేగం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

.తెలుగుదేశం పార్టీ కొన్ని పథకాలు ప్రకటిస్తేనే.. వైసీపీ నేతలకు నిద్రపట్టడం లేదు
- ఈసారి వైసీపీకి ఓ టమి తప్పదన్న మాజీ మ ంత్రి పరిటాల సునీత
- మ్యానిఫెస్టో ప్రకటనపై చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

రాప్తాడు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ కొన్ని పథకాలు తీసుకొస్తే వైసీపీ నాయకులకు నిద్ర పట్టడం లేదని, అదే పూర్తి స్థాయి మేనిఫెస్టో ప్రకటిస్తే వారి పరిస్థితి ఏంటని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. మహానాడు వేదికగా ప్రజలు మెచ్చే మినీ మ్యానిఫెస్టో విడుదల చేసినందుకు కృతజ్ఞతగా.. రాప్తాడు టిడిపి కార్యాలయంలో చంద్రబాబు చిత్రపటానకి పాలాభిషేకం చేశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జై చంద్ర బాబు అన్న నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ గతంలో ఏ రాజకీయ పార్టీ ఇవ్వని విధంగా అన్ని వర్గాలకు న్యాయం చేసేలా మేనిఫెస్టో ప్ర కటించారన్నారు. చంద్రబాబు మేనిఫెస్టో ప్రకటించిన వెంటనే వేగంగా ఇది జనంలోకి వెళ్లింద న్నారు. ఇక దేశ చరిత్రలో ఎవ రూ ఇవ్వని విధంగా బిసిలకు రక్షణ చట్టం అనేది గొప్ప నిర్ణయమన్నారు. ఈ కార్యక్రమంలో టీ డీపీ నాయకులు, పాల్గొన్నారు.

బోగినేపల్లిలో వైసీపీ నేత భౌతిక కాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎంఎల్ఏ, ఎంపిపి

బొమ్మనహాళ్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

రాప్తాడు మండల పరిధలోని బోగి నే పల్లి గ్రామానికి చెం దిన వైసీపీ నేత గుగ్గిళ్ల రాజగోపా ల్‌రెడ్డి బ్రెయిన్ స్ట్రో క్‌తో మరణించా రు. విషయం తెలుసుకున్న రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్ర కాష్‌రెడ్డి మృతుని భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చారు.

ఆయన కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం రాప్తాడు ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనాం ాయ ణరెడ్డి, జడ్పిటిసి పసుపుల హేమావతి ఆది, వైస్ ఎంపిపి భోయ రామాం జినేయులు, మండల కన్వీనర్ శేఖర్ తదితర మండల నాయకులు మృతదే హానికి పూలమాల వేసి నివా ళులు అర్పించారు.

ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ పర్యవరణ దినోత్సవంలో పాల్గొన్న నగర మేయర్

కేంద్ర మంత్రితో మాట్లాడుతున్న మేయర్ వసీం

కేంద్ర మంత్రితో మాట్లాడుతున్న మేయర్ వసీం

అనంతపురం, జూన్ 5 ప్రభాతవార్త

అనంతపురం నగర మేయర్ మహ్మద్ వసీం సలీమ్ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అంతర్జాతీయ పర్యవరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన హాజరయ్యారు. రోజురోజుకు పర్యావరణంలో వస్తున్న మార్పులు వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేం దుకు ఆయా ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్యల గురించి అవగాహన కల్పించారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్ర మంలో అనంతపురం మేయర్, విజయవాడ మేయర్ పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన నగర మేయర్ : ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ పర్యవరణ దినోత్సవంలో పాల్గొన్న అనంతరం కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌ను నగర మేయర్ మొహ్మద్ వసీం సలీమ్ మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. నగర అభివృద్ధికి తోడ్పాటును అందించాలని నగరంలో పర్యవరణ పరిరక్షణకు సంబంధించి చొరవ చూపాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న పథకాలను నగర అభివృద్ధికి కేటాయించాలని ఆయన కోరారు.

ప్రజా సంక్షేమమే వైకాపా ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

గుత్తి, జూన్ 5 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా నవరత్నాల పథకాలతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందచేస్తూ వారి అభ్యున్నతికి తమ వైకాపా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే వై.వెంకట రామిరెడ్డి పేర్కొన్నారు. మండ లంలోని ఊబిచెర్ల గ్రామంలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటా కలియ తిరిగి ప్రజలకు సం క్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అర్హత వుండి పథకాలు పొందని వారు తమ దరఖాస్తులను సచివాలయలంలో అందచేయాలని నిర్ణీత వ్యవధిలోగా వాటిని పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలోని సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అం దేలా కృషి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్య క్రమంలో గుంతకల్లు మున్సిప ల్‌వైస్‌చైర్ పర్సన్ నైరుతిరెడ్డి, సర్పంచు చిదంబరి, ఎంపిపి విశాలాక్షి, ఎంపిడిఓ శ్రీని వాసులు, తహశీల్దార్ మహ బూబ్‌బాష, మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కండి

పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మొక్కలు నాటుతున్న ఎస్‌పి ఎస్.వి. మాధవ రెడ్డి

పుట్టపర్తి, జూన్ 05, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పుర స్కరించుకొని జిఆల్ల కేంద్రం పుట్టపర్తి పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ, నేటి ఆధునిక సమాజంలో పార్యవరణ పరిక్షణ ఎంతో ఆశ్యకమైందన్నారు. పర్యావరణానికి అనుకూలంగా మన జీవనశైలి మార్చు కోవాలని,ఇందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్‌పి ఎన్.విష్ణు, ఎఆర్‌డ ిఎస్‌పి జడ్.విజయ్‌కుమార్, డిఎస్‌పి వాసుదేవన్, రూరల్ సిఐ జయనా యక్, ఎఆర్ ఆర్ఐలు టైటాస్, శ్రీశైలం రెడ్డి, నారాయణ, ఆర్ఎస్ఐలు, ఇతర సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు.

ప్రజల అభివృద్ధే మా లక్ష్యం
- గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

.కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

పామిడి, జూన్ 05 ప్రభాతవార్త

ప్రజాభివృద్ధే మా లక్ష్యమని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెం కట్రా మిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని పామిడమ్మ దేవా లయంలో కమ్యూనిటీ భవన నిర్మా ణానికి రూ.10 లక్షల నిధులను మంజూరు చేసిన గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి సోమ వారం నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకా లను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. స్వర్గీయ వైఎస్ఆర్ ఆశయాలకు అనుగుణంగా ప్ర భుత్వ పథకాలన్నీ ప్రజల ధరికి చేర్చాలన్న ఉద్దేశ్యంతో ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి సచవాలయ వ్యవస్థ ద్వార ప్రజల వద్దకే పాలనను తీసుకొచ్చారని తెలిపారు.

జగన్మోహన్‌రెడ్డి లక్ష్యానికి అనుగుణంగా ప్రజాభ్యు న్నతికి పాటుపడుతున్నామని ఈనేపథ్యంలో నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యే కించి పామిడి అభివృద్ధికి నిధులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరా మని త్వరలోనే పట్టణ రూపురేఖలను మార్చబోతున్నామని వివరించారు. అంతకుముందు పామిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం పామిడిమ్మ దేవాలయం సమీ పంలో నివాసముంటున్న బోయ రామాంజనేయులు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడని ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకోవాలని నాయ కులు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి దృష్టికి తీకురాగా స్పందించి ఆయన బోయ రామాంజ నేయులు బార్య కు రూ.10 వేలను అందజేసి ఆందోళన చెందవద్దని ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, వైసీపీ రూరల్ కన్వీనర్ పాళ్యం నారాయణరెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్య దర్శి లావ నూరు మధుసూదన్‌రెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్న కేశవరెడ్డి, ఎంపిడిఓ ప్రభాకర్ నాయక్, పంచాయతీరాజ్ జేఈ హేమ్లానా య క్, నాయకులు జోజోడే కుమార్, బెల్లాల రమణారెడ్డి, పి.కొం డాపురం సునీ ల్‌రెడ్డి, పార్వతీశ్వర్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, అనుంపల్లి సూరి, ఐడియా మధు సూదన్‌రెడ్డి, రజాక్, సాలెహా, మహబూ బ్‌బాషా, మునగల రంగనాయకులు, రామచంద్ర, నాగేశ్వర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, కుమ్మెత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ సంక్షేమానికి తోడ్పాటునందిస్తాం
- ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత

సమావేశంలో మాట్లాడుతున్న ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత

అనంతపురం సిటీ, జూన్ 5 ప్రభాతవార్త

రైతాంగ అభివృద్ధికి ఏడిసిసి బ్యాంకు ద్వారా చేయూతనందిస్తామని ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత పేర్కొనాన్రు. ఏడిసిసి బ్యాంకు పరిధిలో సోమవారం నా బార్డు ఆధ్వర్యంలో ఆడిట్‌ను నిర్వహించారు. ఆడిట్ ముగింపు సందర్భంగా ఏడిసిఇస బ్యాంకు ప్రధాన కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లిఖితతోపాటు నాబార్డు అధికారి ఉషా సంతోష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాబార్డు అధికారిని ఉషా సంతోష్ మాట్లాడుతూ.. ఏడిసిసి బ్యాంకు 2023 సంవత్సరంలో ఘనసీయమైన ప్రగతిని సాధించిందని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో రానున్న ఏడాదిలో కూడా పని చేసి నిరార్థక ఆస్తులను 5 శాతం కంటే తగ్గించాలని కెవైసిని 100 శాతం పూర్తి చేస్తూ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత మాట్లాడుతూ.. నా బార్డు సహకారంతో రైతులకు ఖాతాదారులకు మరింత విస్తృతంగా సేవలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాబార్డు డిడిఎం అనురాధ, బ్యాంకు సిఇఓ రాంప్రసాద్, పాలక వర్గ సభ్యులు శంకర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, హైదర్‌వలి, ఈశ్వర్‌రెడ్డితోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి - హాజరైన జె.సి అశ్మిత్‌రెడ్డి

గ్రామంలో పర్యటిస్తున్న జె.సి అశ్మిత్‌రెడ్డి

యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటున్న అశ్మిత్‌రెడ్డి

పెద్దవడుగూరు, జూన్ 5 ప్రభాతవార్త

మండలంలోని కండ్లగూడూరు, రాంపురం గ్రామంలో సొమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశంపార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామాల్లో తిరుగుతూ ప్రజలను పలుకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన ప్రజలకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పెద్దవడుగూరు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, జె.సి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

బొమ్మగానిపల్లిలో పాటిల్ గోవింధరెడ్డి కాలనీని ప్రారంభించిన మంత్రి ఉషాశ్రీచరణ్

భూమిపూజ చేస్తున్న మంత్రి

బ్రహ్మసముద్రం, జూన్ 05 ప్రభాతవార్త,

మండలంలోని బొమ్మగాని పల్లిలో పాటిల్ గోవింధరెడ్డి కాలనీని స్త్రీశిశు సంక్షేమశాక మంత్రి ఉషాశ్రీచరణ్ ప్రారంభి ంచారు అనంతరం మంత్రి మాట్లాడుతూ తన తండ్రిగారైన పా టిల్ గోవిందరెడ్డి పేరు చిస్తా యిగా పేదల గుండెల్లో నిలిచి పో వాలన్న సంకల్పంతో సర్పంచ్ అదినారాయణరెడ్డి తన అన్నతమ్ముళ్ళ పేదలకు రెండ ెకరాల సాగుభూమిని ఇళ్ళస్థాలాలకోసం పేదప్ర జలకు ఇవ్వ డం సంతోషం గావుందని అన్నారు ఉన్న తల్లితండ్రులను చూడ లేక వీధి పాలుచేసే కోడుకులు తమకు జన్మనిచ్చిన తడ్రిపేరు చిరస్థాయిగా నిల వాలన్న సంకల్పం గొప్పదని మంత్రిఅన్నారు.అనంతరం ఇళ్ళపట్టాలు పంపిణీ చేసి కాలనీలో మొక్కలు నాటారు

ఈ కార్యక్రమంలో ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి, కనివనర్ బసవరాజు,జిల్లా ఏడిసీసి బ్యాంక్ డైరెక్టర్ రామాం జినేయులు, సర్పంచ్‌లు,ఎంపిటీసీలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ప్రతి ఒక్కరు మెక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం
- జిల్లా ఎస్పీ శ్రీనివాసురావు

మెక్కలు నాటుతున్న ఎస్పీ శ్రీనివాసురావు

బుక్కరాయసముద్రం, జూన్ 5 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు మెక్కలు నాటు దాం పర్యావరణాన్ని కాపాడు దామని అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీనివాసురావు అన్నారు. సోమవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలో ని శిద్దరాంపురం పంచాయితీ పరిది లోని పోలీసు హౌసింగ్ లేఔట్ లో ప్రపంచ పర్యావరణ దినోత్స వం సందర్భంగ మెక్కలు నాటే కార్యక్రమంలో చేపట్టారు.ఈ సందర్భంగ ఆయన మాట్లడుతూ ప్రతి ఒక్కరు మెక్కలు నాటి వాటి పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. కేవలం మెక్కలు నాటితే సరిపోదు వాటిని పెంచడం మనందరి భాద్యత. వర్షాకాలం ప్రారంబం అవుతుంది మనం బుజించే పండ్లు ఏవైనసరే వాటి విత్తనాలను ఎక్కడ పడితే అక్కడ పడేయ కుండ పొలంగట్లు మీద,పెరట్లో, బంజర భూముల్లో ఇతర ప్రభుత్వ స్థలాల్లో నాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎంపీపీ సునీత,జడ్పిటీసీ నీలం భాస్కర్,ఎంపిడిఒ విజయ బాస్కర్,ఏపివో శ్రీదేవి, సర్పంచు కొండన్న, వైసిపి నాయకులు బుల్లే నారాయణస్వామి, మల్లికార్జున, మారుతి ,డిఎస్పీలు, ఉపాదిహామికూలీలు తదితిరులు పాల్గొన్నారు.

వైసిపి నాయకుని జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఫయాజ్‌బాష

చవ్వా రాజశేఖర్‌రెడ్డికి కేక్ తినిపిస్తున్న ఫయాజ్‌బాష

తాడిపత్రిఅర్బన్, జూన్ 5 ప్రభాతవార్త

పట్టణానికి చెందిన వైసిపి నాయకులు చవ్వా రాజశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలను హీరాపురం ఫయాజ్‌బాష ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి హాజరైన వారికి పంచిపెట్టారు. ఇందులో భాగంగా పేదవారికి అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, ఫయాజ్‌బాష ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్‌బాష, ఉమ్మడి గురు ప్రసాద్, తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.